ప్రజాశక్తి

శనివారం 7 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

బీచ్ కిటకిట

● ఉత్సాహంలో ఫెస్టివల్ ● హోరాహోరీగా కబడ్డీ పోటీలు

● ఫుడ్ కోర్టుల వద్ద జనం ● వివిధ రకాల స్టాల్స్, హెలీ రైడ్స్ ఏర్పాటు

మసులా బీచ్ ఫెస్ట్ ఉత్సాహంగా సాగుతోంది. రెండో రోజు శుక్రవారం సందర్శకులు పోటెత్తారు. ఫుడ్ కోర్టులు కిటకిట లాడాయి. సీ కయాకింగ్‌కు ఆదరణ లభించింది. వాలీబాల్ పోటీలను ప్రజలు ఆసక్తిగా తలకించారు. బీచ్ కబడ్డీ పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. అమ్యూజ్ మెంట్‌కు, ప్యారా గ్లైడింగ్‌కు ఆదరణ లభించింది. హెలీ రైడ్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. సాయంత్రం కురిసిన చిరుజల్లులతో ప్రజలు సేద తీరారు. చల్లని సాయంత్రం వేళ బీచ్ పరిసరాలు వర్షం రాకతో ఆహ్లాదంగా మారాయి. హోరాహోరీగా బీచ్ కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వాటర్ స్పోర్ట్స్‌కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్ మారుతుందన్నారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న 12వ జాతీయ బీచ్ కబడ్డీ సీనియర్ పురుషులు, మహిళల పోటీలు అంగరంగ వైభవంగా గురువారం రాత్రి 7 గంటలకు మొదలై అర్ధ రాత్రి వరకు జరిగాయి. ఈ పోటీలకు దేశం నలుమూల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన 22 మహిళల టీమ్‌లు, 23 పురుషుల 23 టీములు పాల్గొంటున్నాయి.

(పూర్తి వివరాలు 5వ పేజీలో)

శాతవాహన కళాశాల కూల్చివేత

● బోయపాటి శ్రీనివాస్ పేరుతో వెలిసిన నోటీసు బోర్డులు ● కోట్ల విలువైన సొసైటీ కబ్జాకు ప్రయత్నం

● బోయపాటి, మరికొందరిపై కేసు ● ఎంఎల్‌సి ఆలపాటిపై ఆరోపణలు ● విద్యార్థి సంఘాల నిరసన

నగరం నడిబోడ్డున ఎంతో చరిత్ర కలిగిన శాతవాహన కళాశాలను కూల్చివేశారు. గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కళాశాల భవనాన్ని అక్రమంగా కూల్చివేశారు. దీంతో కళాశాల వద్ద శుక్రవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఓవైపున కూల్చివేతలు, మరోవైపు అధ్యాపకులు, విద్యార్థి సంఘాల ఆందోళనలు, పోలీసుల రంగ ప్రవేశం... ఇలా ఉదయం నుంచి రాత్రి వరకు కళాశాల వద్ద హడావుడి చోటుచేసుకుంది. కళాశాల భవనాలను కూల్చివేయడమే కాకుండా బోయపాటి శ్రీనివాస అప్పారావు పేరుతో అక్కడ బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. దీంతో కళాశాల వివాదం రోజుకో మలుపు తిరుగుతూ కేసుల వరకూ వెళ్లింది. 1969లో స్థాపితమైన శాతవాహనా కళాశాల గత 56 సంవత్సరాలుగా నడుస్తోందని కళాశాల బోధన, ఇతర సిబ్బంది తెలిపారు. సొసైటీలో నెలకొన్న వివాదాల కారణంగా అర్ధంతరంగా కళాశాలను కూల్చివేయడం సరికాదన్నారు. తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 400 మంది విద్యార్థులు, సుమారు 25 మంది బోధనా సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. కళాశాల స్థలం కొనుగోలులో తమ పాత్ర ఉందని, ప్రతి అధ్యాపకుడు సుమారు రూ.4 లక్షల చొప్పున చెల్లించామని, ఇప్పటికీ తమ వద్ద రశీదులు ఉన్నాయని తెలిపారు.

శాతవాహన కళాశాల భవనాలను కూల్చివేసిన దృశ్యాలు

మరోవైపు శాతవాహన కళాశాలను అక్రమంగా కూల్చివేయడమే గాక పెద్దఎత్తున అల్లర్లకు పాల్పడ్డారని బోయిపాటి శ్రీనివాస్ అప్పారావు, డి.శ్రీకాంత్, వి శ్రీనివాసరావు, ఎం రమా సత్యనారాయణతోపాటు మరికొంత మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. శాతవాహనా కళాశాల భవనాల కూల్చివేతను ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్ ఖండించారు. ఎఐఎస్‌ఎఫ్, వైఎస్‌ఆర్‌సి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఎంతో చరిత్ర కల్గిన శాతవాహన కళాశాలను రాత్రికి రాత్రే నేల మట్టం చేయడం దుర్మార్గమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. వందల కోట్ల విలువైన కళాశాల భూములను రక్షించాలని డిమాండ్ చేశారు.

(పూర్తి వివరాలు మెయిన్ పేజీలో)

ప్రశాంతంగా మెగా డిఎస్‌సి పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మెగా డిఎస్‌సి పరీక్షలు తొలిరోజు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో 1,150 మంది అభ్యర్థులకుగాను 1,008 (87.65 శాతం) మంది హాజరయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పీఎస్‌సీఎంఆర్)లోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజులపాటు జరిగే మెగా డిఎస్‌సి పరీక్షలు రాసేందుకు దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్

(మిగతా 2లో)

14న ఆపరేషన్ బుడమేరు అమలుకు దీక్ష

సిపిఐ రౌండ్‌టేబుల్‌లో నిర్ణయం

ప్రజాశక్తి - విజయవాడ : ఆపరేషన్ బుడమేరును అమలు పరచాలని కోరుతూ ఈనెల 14న విజయవాడలో నిరసన దీక్షలు చేపట్టాలని శుక్రవారం జరిగిన సిపిఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. గాంధీనగర్ శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్‌టేబుల్‌లో పలువురు వక్తలు మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, మాజీ మంత్రి వడ్డే శోభనాధేశ్వరరావు, విశ్రాంత ఇరిగేషన్ ఇంజనీర్ ఖమ్మంపాటి పాపారావు, ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది బుడమేరు వరదల వల్ల విజయవాడ నగరంతో సహా పలు గ్రామాలు, పంట పొలాలు దెబ్బతిని ప్రజలు తీవ్రంగా నష్టపోయారని గుర్తుచేశారు. ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆపరేషన్ బుడమేరును తక్షణమే అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. 8 నెలల క్రితం వచ్చిన బుడమేరు వరదల వల్ల కనీవినీ రీతిలో ప్రజలు

(మిగతా 2లో)

కోటేశ్వరరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్‌ఎ గద్దె, సిపిఎం, సిఐటియు నాయకులు బాబురావు, సిహెచ్.నర్సింగరావు

వార్త మెయిన్‌లో

'నవత' వ్యవస్థాపకులు కోటేశ్వర రావు అంత్యక్రియలు

చల్లపల్లి రాజా కుమారుడు, మాజీ ఎంపి

యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ కన్నుమూత

వార్త మెయిన్‌లో

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

కుక్కలవాని చెరువు స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలి : సిపిఎం

విజయవాడ రూరల్ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం కుక్కలవాని చెరువు వద్ద అనుకూలంగా ఉన్న స్థలాన్ని అర్హులైన స్థానిక పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని సిపిఎం మండల కమిటీ సభ్యుల సమావేశం తీర్మానించింది. మండలంలో ఇతర గ్రామాల్లో కూడా పేదలకు అనువైన చోట ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరింది. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తీర్మానించింది. సిపిఎం మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు ప్రతిపాదించిన ఈ తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. పార్టీ విజయవాడ రూరల్ మండల సభ్యుల రాజకీయ శిక్షణ శుక్రవారం పి.నైనవరంలో జి.వి.రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ మతోన్మాద, విచ్ఛిన్న శక్తుల కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. విద్యుత్ భారాలను, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.వెంకటేశ్వరరావు, నాయకులు సట్టు శ్రీనివాస్, మాదు దుర్గారావు, రమేష్, గుంటక చిన వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

డిఇఒకు సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు, నైట్ వాచ్మెన్ లకు పెండింగ్ లో ఉన్న 3 నెలల జీతాలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.సిహెచ్.సుప్రజ, జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వి.సుబ్బారావుకు శుక్రవారం పలు సమస్యలపై వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం సుప్రజ, ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్కూల్ శానిటేషన్ వర్కర్లను యధావిధిగా కొనసాగించాలని, ప్రభుత్వం నిబంధనల పేరుతో ఆయాలను తొలగించడం సరికాదని అన్నారు. ఇచ్చే అతి తక్కువ వేతనాలు కూడా నెలల తరబడి పెండింగ్లో పెడుతున్నారని విమర్శించారు. కనీస వేతనాలు అమలు చేయడంలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొస్తున్న 300 మందికి ఒక ఆయా నిబంధనల వల్ల వందలాది మంది ఆయాలు రోడ్డున పడతారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సదుపాయాలను వారికి వర్తింపచేయాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై డిఇఒ స్పందిస్తూ రెండు రోజుల్లో నైట్ వాచ్మెన్, స్కూల్ ఆయాలకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలలు జీతాలను ఇస్తామని హామీ ఇచ్చారని సిఐటియు నేతలు తెలిపారు.

ఒత్తిడి రహిత జీవితానికి యోగా దోహదం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఒత్తిడి రహిత జీవితానికి యోగా ఉపయోగపడుతుందని.. డయాబెటిస్, హైపర్ టెన్షన్, స్థూలకాయం వంటి జీవనశైలి రుగ్మతల నుంచి యోగా రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం విజయవాడలోని బీఆర్‌టీఎస్ యోగాస్ట్రీట్ నందు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ బార్ అసోసియేషన్ భాగస్వామ్యంతో లాయర్ల థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశంతో భారతదేశ వారసత్వ సంపద అయిన యోగాను సమాజంలోని ప్రతి వర్గానికి చేరువచేసేందుకు కషిచేస్తున్నామని, ఇందులో భాగంగా రోజుకో వర్గ ప్రజలతో థీమ్ యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం లాయర్లతో థీమ్ యోగా

నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏకే బాషా, సెక్రటరీ కేవీ రంగారావు, మాజీ కార్యదర్శులు జున్ను శ్రీధర్, పుప్పాల శ్రీనివాసరావు, సభ్యులు పి.జయలక్ష్మి, టి.హరికష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతేల్లహి, డా. రత్నప్రియదర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'విజయవాడ ప్రెస్‌క్లబ్'పై జర్నలిస్టులంతా మాట్లాడుకోవాలి

మంత్రి నిమ్మల సూచన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : "విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిది, అది ఒక యునియన్‌కే ఎలా చెందుతుంది, మీరంతా కలిసి మాట్లాడుకోవాలి" అని జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్ సాధన సమితి నేతలు శుక్రవారం మంత్రి నిమ్మలను అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రెస్‌క్లబ్ ఒక యునియన్ చేతిలో ఉందా ? నాకు మరోలా తెలిసిందే?' అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పాలకోల్లులో ప్రెస్‌క్లబ్‌కు ఇప్పుడే శంకుస్థాపన చేసి వచ్చానన్నారు. పాలకోల్లు ప్రెస్‌క్లబ్‌కు రూ.25 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపి ఎంపిఎ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ నమ్మయ్య, జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను, మన్నె మధుసూధన్ రావు, మన్నె సాంబశివరావు గారి కుమారుడు, నివాసం: ఫ్లాట్ నెం.104, యష్ టవర్స్, హైస్కూల్ రోడ్డు, పోరంకి, పిన్: 521137, నా పేరును మన్నె మధుసూధన రావుగా మార్చుకున్నాను. ఇక నుండి నాకు మన్నె మధుసూధన రావు అనే పేరుతోనే గుర్తింపు ఉంటుంది.

మొదటిపేజీ తరువాయి

ప్రశాంతంగా మెగా డిఎస్‌సి పరీక్షలు ప్రారంభం

ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకున్నామని, తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మైలవరంలోని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పరీక్షకు మొత్తం 319 మంది హాజరయ్యారు.

కృష్ణాజిల్లాలో ....

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లాలో మెగా డిఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు జిల్లావ్యాప్తంగా మొత్తం 1214 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 1022 మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె.రామారావు తెలిపారు. 192 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 22 మందికిగాను 18 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు.

14న ఆపరేషన్ బుడమేరు అమలుకు దీక్ష

తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రాష్ట్ర ప్రభుత్వం ఆ సందర్భంగా బుడమేరు ముంపుకు కారణమైన అన్ని అంశాలను పరిశీలించి ఆపరేషన్ బుడమేరును ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు బుడమేరు డైవర్షన్ కాల్వ మరమ్మత్తులు అరకొరగా చేపట్టి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందని విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన నిధులు కేటాయించి బుడమేరు ప్రక్షాళన పనులు చేపట్టి వరదల నుండి విజయవాడ నగరాన్ని పరిసర ప్రాంతాల ప్రజలను పంట భూములను కాపాడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి ఈశ్వరయ్య, కెవివి ప్రసాద్, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, డిబిఎఫ్ నాయకులు కొరివి వినయ్ కుమార్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

బీఫ్ వ్యాపారులు నిబంధనలు పాటించాలి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : బక్రీద్ నాడు బీఫ్ వ్యాపారులు విధిగా నిబంధనలకనుగుణంగా వ్యవరించకపోతే చట్టపరమైె చర్యలు తీసుకుంటామని విజయావడ నగర పాలక సంస్థ కమిషనర్ ద్యానచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గోహత్య నిషేద చట్టం అమలులో ఉందని, దీని ప్రకారం ఆవులను చంపడం చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక (స్లాటర్ హౌస్) రూల్స్, 2001లోని రూల్ 3 చట్టం ప్రకారం అధికారం పొందిన సంబంధిత అథారిటీ ద్వారా గుర్తించబడిన లేదా లైసెన్స్ పొందిన స్లాటర్ హౌస్‌లో తప్ప మునిసిపల్ ప్రాంతంలో ఏ వ్యక్తీ ఏ జంతువునూ వధించకూడదని పేర్కొన్నారు. పండుగ వేళ పశువధ నిర్వహణకు నగరపాలక సంస్థ కబేళాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & First Floor, 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020.
Goverment Of India

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/1002/2019 20-09-2022

Union Bank of India, Ayodhyanagar Branch, Vijayawada.
Versus
SRI JUJJURI SRINIVASA RAO & ANOTHER

To
(CD 1) Sri Jujjuri Srinivasa Rao, S/o Durga Rao, D.No. 77-48-12, Maszid Street, Prakash Nagar, Vijayawada-520015.
(CD 2) Smt Jujjuri Vijayalakshmi, W/o Srinivasa Rao, D.No. 77-48-12, Maszid Street, Prakash Nagar, Vijayawada-520015.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/159/2018** an amount of **Rs. 23,99,912.13 Ps** (Rupees Twenty Three Lakhs Ninety Nine Thousands Nine Hundred Twelve And Paise Thirteen Only) along with pendentellite and future interest **@10.25%** Compound Interest Monthly w.e.f. **12/01/2018** till realization and costs of **Rs. 45,000/-** (Rupees Forty Five Thousands Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **25-10-2022 at 10.30 a.m** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay,

(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **20-09-2022**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer.

కోర్టు ప్రకటన

IN THE HON'BLE COURT OF THE XV ADDL. DISTRICT JUDGE AT NUZVID
O.S. No. 01 / 2024

Between
Smt. Lokam Neeraja,
.............Plaintiff
And
Gumpena Rama Chandra Rao, and others .... Defendants

3. Smt. Gumpena Venkayamma, W/o Late Gumpena Rama Rao, Hindu, Aged about 70 yrs, House wife, R/o D.No. 1-3/18-33C,Gupta centré, Vidhyadara puram, KalyanaMandapam Road, Vijayawada,. NTR District 520012.
.... 3rd defendant

4. Smt. Kandhimalla Veera Lakshmi Jyothi, W/o Kandhimalla Devaraju, D/o Late. Gumpena Rama Rao, Hindu, Aged about 45 yrs, R/o D.No. 1-3/18-33C, Gupta Centre, Vidhyadarapuram, Kalyana Mandapam Road, Vijayawada, NTR District-520012.
...... 4th defendant

పై నెంబరు దావా నందు మీ హాజరు నిమిత్తం ది.23-06-2025 న కు వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదిన 3 డిఫెండెంట్/ మరియు 4వ డిఫెండెంట్ అయిన మీకు ఏమైన అభ్యంతరములు ఉన్నయెడల మీరు గాని, మీ తరుపు వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ది. 23-06-2025 వ తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోన వలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడ మైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 23-06-2025
ఇట్లు :-
టి.వి నవకుమార్, కె.ఆర్ రాఘవేంద్రరావు,
న్యాయవాదులు, విజయవాడ-3.

కోర్టు ప్రకటన

IN THE HON'BLE COURT OF THE XV ADDL. DISTRICT JUDGE AT NUZVID
I.A.No. 167 / 2024
IN
O.S. No. 01 / 2024

Between
Smt. Lokam Neeraja,
...Petitioner/Plaintiff
And
Gumpena Rama Chandra Rao,and others ....Respondents/ defendants

3. Smt. Gumpena Venkayamma, W/o Late Gumpena Rama Rao, Hindu, Aged about 70 yrs, House wife, R/o D.No. 1-3/18-33C,Gupta centré, Vidhyadara puram, KalyanaMandapam Road, Vijayawada,. NTR District 520012.
.......3rd Respondent / 3rd defendant

4. Smt. Kandhimalla Veera Lakshmi Jyothi, W/o Kandhimalla Devaraju, D/o Late. Gumpena Rama Rao, Hindu, Aged about 45 yrs, R/o D.No. 1-3/18-33C, Gupta Centre, Vidhyadarapuram, Kalyana Mandapam Road, Vijayawada, NTR District-520012.
...... 4th Respondent / 4th defendant

పై నెంబరు ఐ.ఎ నందు మీ హాజరు నిమిత్తం ది.23-06-2025 న కు వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదిన 3 డిఫెండెంట్ / 3వ రెస్పాండెంట్ మరియు 4వ డిఫెండెంట్/4వ రెస్పాండెంట్ అయిన మీకు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల మీరు గాని, మీ తరుపు వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ది. 23-06-2025 వ తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోన వలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడ మైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 23-06-2025
ఇట్లు :-
టి.వి నవకుమార్, కె.ఆర్ రాఘవేంద్రరావు,
న్యాయవాదులు, విజయవాడ-3.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 7 జూన్ 2025

బిటెక్ ఎనిమిదో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి బిటెక్ ఎనిమిదవ సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విశ్వవి ద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విడుదల చేశారనిపరీక్షల నియంత్రణా ధికారి డా.పి.వీర బ్రహ్మాచారి తెలియజేశారు.204 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా 204 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పూర్తి వివరాలను www.kru.ac.in వెబ్సైట్‌లో పొందు పరిచినట్లు తెలిపారు.

యుజి 2, 4 సెమిస్టర్ పునఃముల్యాంఖనం నోటిఫికేషన్ విడుదల : కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల యూజి రెండు, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు పునః ముల్యాకనం కొరకు కృష్ణా విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16 వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల నియంత్రణ అధికారి డా పి వీరబ్రంహాచారీ తెలిపారు. ఆసక్తికలవారు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆన్లైన్ లో ఫీజ్ చెల్లించి దరఖాస్తులను సంబంధిత కళాశాలల్లో అందచే యాలన్నారు. ఒక్కో పేపరుకు రూ.800 రూపాయలు ఫీజు చెల్లించాలన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : పేద విద్యార్థినులు ప్రతిభతో ఎదగాలని టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని టీడీపీ మండల కార్యాలయంలో గోగినేనిపాలెం జిల్లాపరిషత్ హైస్కూలులో ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలను టీడీపీ ఆధ్వర్యంలో చిట్టిబాబు సత్కరించారు. 500పైగా మార్కులు పొందిన విద్యార్థినులు కోనేరు వల్లి కుమారి (541-వెలివోలు), యలకొండ నాగ సాయిలక్ష్మీ (531-చిన్నకళ్ళేపల్లి), ములగాలపల్లి హాసిని (524-చిన్నకళ్ళేపల్లి)లకు గ్రీన్ గోగినేని పాలెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15వేలు ఆర్థికసాయం అందచేశారు. చందన నరసింహారావు, లింగం బాబురావు, అడపా వెంకటేశ్వరావు, ప్రవీణ్ బాబురావు పాల్గొన్నారు.

వైసిపి మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా అడబాల అప్పారావు

ప్రజాశక్తి - గుడివాడ : వైసిపి మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా వైసీపీ నాయకులు అడబాల అప్పారావు నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక భాస్కర్ థియేటర్ వద్ద అడబాల కార్యాలయంలో అధ్యక్షుడిగా నియమితులైన అప్పారావును వైసిపి నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, నాయకులు పాలేటి చంటి పాల్గొన్నారు.

యోగా సాధనతో రుగ్మతలు దూరం : కలెక్టర్

ప్రజాశక్తి-మొవ్వ : యోగా సాధనతో రుగ్మతలు దూరమవుతాయని కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. శుక్రవారం మొవ్వ మండలం, కూచిపూడి గ్రామంలోని జిమ్ ప్రాంగణంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీసమేతంగా పాల్గొనగా, స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు ఉత్సాహంగా పాల్గొని ప్రజలతో పాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను ప్రతిరోజు సాధన చేయడం ద్వారా ఆరోగ్యం కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని, వారి జీవనశైలిలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ

యోగాసనాలు వేస్తున్న ఎంఎల్ఎ, కలెక్టర్, ఎస్‌పి, జెసి

కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, ఏపీ పర్యాటక శాఖ ఏడి లజ్వంతి నాయుడు, ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు పాల్గొన్నారు.

యోగా వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : యోగాంధ్ర మాసోత్సవం పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యం లో శుక్రవారం 18 నుంచి 35 వయస్సు లోపు వారికి యోగా క్విజ్, యోగా వ్యాసరచన, నినాదాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విజేతలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. యోగా గురువు జి.కష్ణ, డిప్యూటీ తహసీల్దార్ ఈవీ శ్రీధర్రావు తదితరులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీవో శేషగిరిరావు

పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

కిశోర వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : శారీరక వ్యాయామం, ఆటలు రెండు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలికి చాలా ముఖ్యమని డిసిపిఓ స్వరాజ్యం అన్నారు. మండలంలోని అంగలూరు అంగన్వాడి కేంద్రం వద్ద కిశోర వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక వ్యాయామం వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుదల పడుతుందని అన్నారు. అనేక వ్యాధుల బారిన పడకుండా కాపాడి, జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రతి ఒకరు శారీరక వ్యాయామం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈవూరి. వాణి, జి ఎం ఎస్ కె. పల్లవి, అంగన్వాడి కార్యకర్తలు కిషోర్ బాలికలు, తల్లులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రతిరోజూ శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటలు తప్పనిసరిగా చేయడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని సూపర్ వైజర్ ఎడి నసీరున్నీసా అన్నారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలంలోని శ్రీదేవి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరివికాసం సమ్మర్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నసీరున్నీసా మాట్లాడుతూ వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపి శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. రోగనిరోధక శక్తి పెరగడం వల్ల గుండెజబ్బులు, డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్ల నుండి ప్రమాదం తగ్గుతుందని, అలాగే నిద్ర కూడా మెరుగుపరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎస్ జయప్రద, ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** పెనమలూరు మండలంలోని గోసాల, గంగూరు, వణుకూరు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంపు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సిహెచ్ విజయలక్ష్మి, సచివాలయ కార్యదర్శి టీ లలిత, మహిళ కార్యదర్శులు డి వికల్ప, తబిత, టీ లిఖిత, కిషోరి బాలికలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శుక్రవారం కుటుంబ సమేతంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కలు చెల్లించుకున్న అనంతరం శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారి కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

ప్రజావేదికలో సమస్యల వెల్లువ

వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

ప్రజాశక్తి-మొవ్వ: పామర్రు నియోజకవర్గం ప్రజల సమస్యలు రహదారులు భవనాల శాఖ 68 కోట్ల రూపాయలతో రహదారుల అభివద్ధికి ప్రతిపాదనలు అందజేశామని నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తెలిపారు. మండల పరిధిలో కూచిపూడి , పెదపూడి వర్తక సంఘ కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమం అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెదపూడి జగనన్న కాలనీలోని సమస్యలను కాలనీవాసులు తెలిపారు. రోడ్లు లేవు, కరెంటు లైన్లు లేవు తమ ఇళ్లల్లోకి పురుగు బుట్ట పాములు వచ్చేస్తున్నాయని, రోడ్లు, లైట్లు వేయించాలని కోరారు. గత ప్రభుత్వంలో తమకు పట్టాలిచ్చి స్థలాలు చూపించలేదని కూచిపూడికి చెందిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ప్రజలు తెలిపారు. డ్రైన్లు, పంట కాల్వల్లో పూడిక తీయలేదని రైతులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే మస్తాన్రావు, ఎంపీడీవో విమాదేవి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని రామలింగేశ్వర రావు, మండల సెక్రెటరీ వేలంకి తులసీదాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజలతో కలిసి ఉంటూ వారి సహచరుడిగా సమస్యలను పరిష్కరించడంలోనే సంతోషం ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే పలు సమస్యలను తక్షణ పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసి చర్యలు తీసుకున్నారు.టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

చల్లపల్లి రాజా కుమారుడు మృతికి బుద్ధప్రసాద్ సంతాపం

ప్రజాశక్తి-మోపిదేవి (చల్లపల్లి) : చల్లపల్లి రాజా కుమారుడు, మచిలీపట్నం పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్(86) మతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. జమిందారు వ్యవస్థలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ ప్రజలకు సేవ చేసిన ఘన చరిత్ర చల్లపల్లి జమిందారు వంశీయుల స్వంతమన్నారు. అలాగే యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ మరణం మచిలీపట్నం ప్రాంతానికి తీరని లోటుగా ఏపిఎస్ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

పనిగంటలు పెంచడంపై నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కార్మిక ప్రయోజనాలను హరిస్తూ కేంద్రం తీసు కున్న చర్యలకు రాష్ట్రాలు వంత పాడుతు న్నాయని శుక్రవారం కార్మిక సంఘాలు మచిలీపట్నం మున్సిపాలిటీ బళ్ల దొడ్డి ప్రాంగణంలో సిఐటియూ, ఏఐటియుసి సంఘాల ప్రతినిధులు కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో కార్మికుల పనివేళలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. 8 గంటల నుంచి 12 గంటలకు కార్మికుల పని గంటలు పెంచడం వలన వారి శారీరక దఢత్వం ఆరోగ్యంపై తీరని ప్రభావం చూపుతుందన్నారు. ఏఐటియుసి నాయకులు ఎర్రంశెట్టి ఈశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి చిరువోలు జయరావు, కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ప్రభాకరరావు మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడుకు చెందిన ప్రధానోపాధ్యాయుడు, ఎస్‌టియు సీనియర్ నాయకులు ముల్లంగి ప్రభాకర రావు శుక్రవారం ఆకస్మికంగా మృతిచెందాడు. కపిలేశ్వరపురం హెచ్‌ఎంగా పనిచేస్తూ ప్రభాకరరావు ఇటీవలే ఇందుపల్లికి బదిలీ అయ్యారు. ఎస్‌టియు ప్రతినిధులు పీకా ఇమ్మానుయేలు, కొమ్ము ప్రసాద్,మండవ గౌరీప్రసాద్, విద్యాసాగర్ లు సంతాపం వ్యక్తం చేశారు.

వైద్యశాలకు ఇన్వర్టర్ వితరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల ఆపరేషన్ థియేటర్ కు కోస్టల్ బ్యాంక్ సామాజిక బాధ్యతగా ఇన్వెర్టర్ శుక్రవారం వితరణగా అందజేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు వైద్యసేవలకు ఆటంకం కలుగుతున్న పరిస్థితుల్లో కోస్టల్ బ్యాంక్ సామాజిక బాధ్యతగా ఇన్వర్టర్ అందజేయడం అభినందనీయమని హాస్పిటల్ అభివద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్ అన్నారు. ఇన్వర్టర్ ద్వారా అత్యవసర శస్త్రచికిత్సలు, డెలివరీలు, క్రిటికల్ కేసులు నిరాటంకంగా కొనసాగుయన్నారు. క్లష్టర్ హెడ్ తాటి రామకష్ణ బ్యాంక్ మేనేజర్ నాగశివకష్ణ, హాస్పిటల్ సూపరింటెండెంట్ స్ఫూర్తి, వైద్య అధికారి రోహిణి, ఫార్మసీ అధికారి మహీధర్ పాల్గొని బ్యాంక్ అధికారులకు కతజ్ఞతలు తెలిపారు.

మూడు వేల మందికి అన్నసమారాధన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని బద్రిరాజు పాలెంలో శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి దేవస్థానం వద్ద శుక్రవారం మూడువేల మందికి అన్న సంతర్పణ నిర్వహించారు. ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. హెూమాలు, అష్టోత్తర శత కలశస్నాపన, వసంతోత్సవం, ద్వాదశ ప్రదక్షిణం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం పవళింపు సేవ నిర్వహించారు.గత బుధవారం నుంచి నిత్య పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, ధాత చాగంటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

దుర్గాఘాట్ ప్రక్షాళన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రతి రోజూ వేలాది మంత్రి యాత్రికులు పుణ్యస్నానమాచరించే దుర్గాఘాట్‌లో అపరిశుభ్రత ఉండటంతో దుర్గగుడి ఇఒ శీనా నాయక్ పరిశీలించారు. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దర్శనం కోసం ఇంద్రకీలాద్రికి విచ్చేసే యాత్రికులు ముందుగా ఇంద్రకీలాద్రి దిగువున దుర్గా ఘాట్‌లో కృష్ణానదిలో పుణ్య స్నానమాచారించి కొండ పైకి రావడం ఆనవాయితీగా వస్తుంది. దుర్గాఘాట్‌లో అపరిశుభ్రత నెలకొని ఉండటం, మహిళలు దుస్తులు మార్చుకునే ప్రదేశాలు అనుకూలంగా లేకపోవడం, దుస్తులు మార్చుకునే ప్రదేశం నుండి నీరు మళ్ళీ నదిలో కలుస్తుండటం, మరుగు దొడ్ల సూచించే బోర్డులు లేకపోవడం, మెట్ల మీద మట్టి పేరుకుపోయి ఉండటం ఆయన పరిశీలించారు. యాత్రికులు విచ్చలవిడిగా షాంపు, సబ్బులు వినియోగిస్తుండటంతో పాటు హాకర్స్‌కి నిర్దేశించిన పరిధి దాటి వచ్చి యాత్రికుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఈ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఇఒ ఆదేశించారు. ఇఒ ఆదేశాల మేరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీంద్రనాధ్ ఠాగూర్ ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గా ఘాట్ పరిశుభ్రతతో పాటు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఘాట్‌లోని మెట్ల మీద మట్టి తొలగింపు, వివిధ సూచిక బోర్డులు ఏర్పాటు, హాకర్స్ నియంత్రణ, నదిలో షాంపు, సబ్బు వాడకుండా నిరంతరం మైక్ ప్రచారం ఏర్పాటు చేశారు.

వెలంపల్లిని కలిసిన ఎండియు ఆపరేటర్లు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక బ్రాహ్మణ వీధిలోని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఎండియు వాహనదారులు మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ఎండియు వాహనాలను కొనసాగించాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలనీ కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అవస్థలను తొలగించేందుకు వైసిపి హయాంలో జగనన్న ప్రవేశపెట్టిన విప్లవాత్మక వ్యవస్థ ఇంటి వద్దకే రేషన్‌ను కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా రద్దు చేయడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆగస్టు నెలలో సంభవించిన వరదలలో ఎన్నడు లేనివిధంగా విజయవాడ నగరం అతలాకుతలమైందని అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎండియు వాహనాలను వినియోగించుకున్న కూటమి ప్రభుత్వం ఎండియు ఆపరేటర్లపై తమ తీరును మార్చుకోవాలన్నారు. ఎండియు ఆపరేటర్లపై పునరాలోచన చేసి వారిని విధుల్లో కొనసాగించాలని, వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎండియు ఆపరేటర్లకు ఎల్లపుడు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

పనిగంటల పెంపుపై నిరసన

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పనిగంటలు పెంచడాన్ని, నిరసిస్తూ తిరువూరు బోసుబొమ్మ సెంట ర్లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు, ప్రజాసంఘాల కార్యకర్తలు శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వి.నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్మిక సంక్షేమం ష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకం మని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయ కులు గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ భద్రం, పంతంగి శ్రీనివాసరావు, ఎస్. వెంకటేశ్వర్లు, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కార్మికులు, నాయకులు

ముగిసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : చెరుకూరి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణాజిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిశాయి. ఈ పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి 62 జట్లు తలపడగా విజేతలుగా అమ్మా క్యారెట్స్, పోరంకి, రన్నర్స్ గుంటుపల్లి యూత్ సీసీ జట్లు నిలిచాయి. వీరికి బహుమతి ప్రదానం ట్రోఫీని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకూరి నరసింహయ్య ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులని ఆయన గతంలో శాసనసభ్యులు మంత్రుల దగ్గర నుండి నిధులను మంజూరు చేయించి గ్రామాభివృద్ధిలో ఎంతగానో తోడ్పడ్డారని, మౌలిక వసతుల కల్పనలో ఆయన చేసిన కృషి మరువలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చెరుకూరి నరసింహారావు మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న వారి

ట్రోఫీ అందజేస్తున్న ఉమా మహేశ్వరరావు

కుమారులు చిన్న వెంకయ్య, వెంకట్రావులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెడల్స్, ప్రోత్సాహక బహుమతులు అందించారు. చదవుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు గుంటుపల్లి తెలుగు యువత పాల్గొన్నారు.

టిబి ముక్తభారత్ అభియాన్ విజయవంతానికి కృషి

ప్రజాశక్తి - నందిగామ : ముప్పాళ్ళ గ్రామంలో టి.బి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిహెచ్‌సి చింతలపాడు డాక్టర్ దివిజ, ఎంఒటిసి డాక్టర్ వాసంతి పేర్కొన్నారు. టి.బి ముక్తభారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గ్రామాల్లో టిబి కేసులను వేగంగా గుర్తించినట్లు తెలిపారు. మరణాలను తగ్గించటం కొత్త కేసులను గుర్తించడం వంటి అంశాలకే ప్రాధాన్య లక్ష్యం అని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగ తాగేవారిని మద్యం సేవించు వారిని గతంలో టిబి వ్యాధి వచ్చిన తగ్గిన వారిని హెచ్‌ఐవి పాజిటివ్ వచ్చిన వారిని గుర్తించి చికిత్స ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చికిత్స సమయంలో రోగి పౌష్టిక ఆహారం తీసుకునేందుకు వారి ఖాతాలో 6వేలు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ , టీ.బి పర్యవేక్షణకులు సైదాబీ, ప్రియాంక ఎస్ టీ.ఎల్.ఎస్ రాజశేఖర్ టి.బి.హెచ్.వి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పూడికతీత పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వర్షాలు రాకముందే డ్రైనేజీ వ్యవస్థను క్లీన్ చేయాలని స్థానిక ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు అధికారులు, పార్టీ నాయకత్వం సమిష్టిగా పూడికతీత పనులు చేపట్టారు. శాంతినగర్, ఇందిరమ్మ కాలనీ పూడికతీత పూర్తి చేసి, ఎస్‌టి కాలనీలో పనులు జరుగుతున్నాయి. తదనంతరం ఆర్‌సిఎం కాలనీలో పూర్తి చేయడం జరుగుతుందని టిడిపి అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు తెలిపారు. ఎస్‌టి కాలనీలో జరుగుతున్న పనులు పరిశీలించిన ఆయన ఇబ్రహీంపట్నంలో ఖాజీమాన్యం తదితర లోతట్టు ప్రాంతాల్లో పూడికతీత పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకిరి వెంకట నరసయ్య, మేడ శ్రీనివాసరావు, కంప కోటేశ్వరరావు, రాగాల జమలయ్య, మొగిలి కిరణ్ పాల్గొన్నారు.

కిల్కారి సేవల ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య సమాచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేంద్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతల కోసం కిల్కారి ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టిందని ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు, యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ తెలిపారు. కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు) యూపీహెచ్ సీలో కిల్కారి ప్రోగ్రామ్‌పై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కిల్కారి కాల్ సర్వీస్‌పై ఆశాలు, పిహెచ్‌సి సిబ్బందికి అవగాహన కల్పించారు. కిల్కారి కాల్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య సమాచారం అందించనున్నట్లు తెలిపారు. గర్భిణి 4వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు గర్భిణులు, బాలింతల మొబైల్స్‌కు ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 01244451660ను గర్భిణులు, బాలింతలు వారి మొబైల్ లో సేవ్ చేసుకుంటే కాల్ వచ్చినప్పుడు లిఫ్ట్ చేసి పూర్తి సమాచారాన్ని వినగలుగుతారని చెప్పారు. ఒకవేళ మళ్లీ తిరిగి ఆ సమాచారాన్ని వినాలంటే 14423 టోల్ ఫ్రీ నెంబర్‌కు చేసి వినవచ్చన్నారు. కిల్కారి సేవలను గర్భిణులు, బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కిల్కారి పీవో మౌనిక, ఆశాలు, పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని గోపినేనిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఈ వైద్య శిబిరంలో రోటరీ క్లబ్ అమరావతి, శంకర్ నేత్రాలయం విజయవాడ వారిచే కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ళజోళ్లు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించబడుతుంది. సాధారణ వైద్య పరీక్షలు కృష్ణ చైతన్య హాస్పిటల్ జగ్గయ్యపేట వారిచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉచితంగా షుగర్, బిపి, రక్త పరీక్షలు, నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వబడునని నిర్వాహకులు తెలిపారు.

బాలుడికి వీల్‌చైర్ బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక వించిపేట నైజాం గేటుకు చెందిన 14 ఏళ్ల బాలుడు (వికలాంగుడు) బొండాడ సతీష్‌కు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ భవానీపురంలోని ఎన్‌డిఎ కార్యాలయంలో వీల్‌చైర్‌ను బహూకరించారు. ఎంఎల్‌ఎ సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు.

బక్రీద్ తోఫా అందజేత

ప్రజాశక్తి - విజయవాడ : బక్రీద్ సందర్భంగా 50 పేద మైనార్టీ కుటుంబాలకు తోఫా అందజేశారు. ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా 1 కెజి గోధుమ రవ్వ, 1 కెజి బాస్మతి బియ్యం, 1 లీటర్ వంటనూనె, 250 గ్రాములు నెయ్యి, 1 కెజి బెల్లం కిట్లను అందజేశారు. సెంట్రల్ నియోజకవర్గంలోని ముస్లిం కుటుంబాలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అన్నారు. మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని అందరూ అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామ పరిధిలోని పారమౌంటు స్టీల్ కంపెనీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పారామౌంట్ సంస్థ అధినేత వెనిగళ్ల సురేష్ ఆదేశాల మేరకు కంపెనీ ఆవరణలో పండ్ల మొక్కలను నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ముఖ్యంగా యువత పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు ముందుండాలని పారామౌంట్ ఎండి ప్రీతంబాబు తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారామౌంట్ సిబ్బంది పాల్గొన్నారు.

బేర్ కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పించాలి

ఆర్‌డిఒకు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి - తిరువూరు : బేర్ మొక్కజొన్న సీడ్ వారి నాస్తికమైన హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన విస్సన్న పేట మండలం, కొండపర్వ గ్రామానికి చెందిన కౌలు రైతులు తమకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తిరువూరు ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఏలూరు జిల్లా కామవరపు కోట, కళ్ళచెరువులోని బేర్ మొక్కజొన్న కంపెనీ ఆర్గనైజర్లు తమ గ్రామానికి వచ్చి బేర్ మొక్కజొన్న విత్తనం చాలా మంచిదని, ఎకరానికి నాలుగు టన్నుల నుండి ఐదు టన్నుల వరకు దిగుబడి వస్తుందని, టన్ను కు రూ. 30 వేలు ఇస్తామని, ఎకరానికి పెట్టుబడి కింద రూ.25 వేలు ముందుగా ఇస్తామని చెప్పారని పేద రైతులు, కౌలు రైతులు నమ్మి 40 ఎకరాల్లో పంట సాగుచేశామని ఆర్డీఓకు తెలిపారు. సరైన దిగుబడి రాకపోతే ఎకరానికి రూ.80 వేలు తమ కంపెనీ నుండి ఇప్పించే బాధ్యత తమదని కంపెనీ సీడ్ ఆర్గనైజర్లు రైతులతో నమ్మబలికారన్నారు. ఎకరానికి పంట పెట్టుబడి, భూమి కౌలుకు తాము రూ.15 వేలు నుండి 20 వేల వరకు వెచ్చించి పంట వేశామని, దుక్కులు, డ్రిప్పు, కూలీలకు, కోతుల నుండి కాపలా కలిపి మొత్తం ఎకరాకు రూ. 70 వేలు ఖర్చయిందన్నారు. తీరా మాకు అమ్మిన విత్తనాలు ట్రయిల్ సీడ్ కావడంతో పంట ఎదుగుదలలోను, క్రాసింగ్ లోను దిగుబడి బాగా తగ్గిందని చెప్పారు. ఈ విషయాన్ని సీడ్ ఆర్గనైజర్ల దృష్టికి తీసుకువెళ్లగా మంచి దిగుబడి వస్తుందని బుకాయించారని, మొక్కజొన్న సీడ్ కంపెనీ నుండి 15 రోజులకు ఒకసారి ఫీల్డ్ ఆర్గనైజరు, సబ్ ఆర్గనైజరు, ఆర్గనైజరు వచ్చి పంట చూసి ఫోటోలు తీసుకొని వెళ్ళేవారన్నారు. 20 రోజులకే డబ్బులు ఎకౌంట్‌లోకి వస్తాయని చెప్పారని, కానీ 60 రోజులు

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

గడిచిన రాలేదని రైతులు ఆర్డీఓకు వివరించారు. గట్టిగా అడిగితే దిక్కున్న చోట చెప్పుకోండని అసభ్యకరంగా మాట్లాడటమే కాకుండా బెదిరిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. బేర్ కంపెనీ నుండి పంట నష్టపరిహారం ఇప్పించి సీడ్ ఆర్గనైజర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పకుండా న్యాయం చేస్తానని ఆర్డీఓ రైతులకు హామీఇచ్చారు. ఆర్‌డిఒను కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వి.నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు సాంబారు వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎం.తిరుపతిరావు పాల్గొన్నారు.

బీచ్ ఫెస్టివల్-2025

కిక్కిరిసిన సముద్రతీరం

- రెండో రోజుకు మసులా బీచ్ ఫెస్టివల్
- వేడుకలకు లక్షలాదిగా తరలి వచ్చిన పర్యాటకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరాన మసులా బీచ్ ఫెస్టివల్ ఉత్సాహంగా.. ఉల్లాసంగా సాగుతున్నాయి. రెండవ రోజైన శుక్రవారం బీచ్ ఫెస్టివల్ కు లక్షలాదిగా తరలి వచ్చారు. పర్యాటకులతో సముద్ర తీరం కిక్కిరిసింది. ఓ పక్క సముద్ర కెరటాల జోరు.. మరో పక్క పర్యాటకుల హోరు కలసి మంగినపూడి బీచ్ అత్యద్భుతంగా మారింది. ఉదయం నుండి సాయంత్రం వరకు సముద్ర స్నానాలు చేసి సందడి చేసిన పర్యాటకులు సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్ చేసి మధురానుభూతులు పొందారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రత్యేక రుచులతో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ పర్యాటకులతో కిటకిటలాడాయి. రెండవ రోజు బీచ్ ఫెస్టివల్ ను 3వ జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలతో రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి ప్రారంభిం చారు. సాయంత్రం నిర్వహించిన స్టేజ్ ఈవెంట్స్ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక, జానపద ప్రదర్శనలతో స్టేజ్ ఈవెంట్స్ ప్రారంభమయ్యాయి.

పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

సీ కయాకింగ్, కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జాతీయ స్థాయి వాటర్ స్పోర్ట్స్‌కు మచిలీపట్నం మంగినపూడి బీచ్ వేదికగా మారింది. మసులా బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా సీ కయాకింగ్, బీచ్ కబడ్డీ పోటీలను భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డికె బాలాజీ ప్రారంభించారు. తొలి రోజున 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలను ప్రారంభించగా రెండవ రోజైన శుక్రవారం 3వ జాతీయ స్థాయి సీ కయాకింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. సుమారు 24 రాష్ట్రాల నుండి 2వేల మంది క్రీడాకారులు తరలి వచ్చారు. తొలిసారిగా సముద్రంలో కయాకింగ్ పోటీలు నిర్వహిస్తుండటంతో వీటిని చూసేందుకు పర్యాటకులు ఆసక్తి కనబరు స్తున్నారు. బీచ్ కబడ్డీ పోటీలకు దేశం నలుమూల నుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన 22 మహిళల టీమ్ లు, 23 పురుషుల టీములు పాల్గొన్నాయి. సీనియర్స్ మహిళల పోటీల్లో బీహార్ పై ఉత్తరప్రదేశ్ జట్టు 50/5 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. గోవాపై హర్యానా జట్టు 49/6 పాయింట్ల తేడాతో గెలుపొందింది. ఢిల్లీపై ఆంధ్రప్రదేశ్ జట్టు 53/17 పాయింట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. విదర్భ పై హిమాచల్ ప్రదేశ్ జట్టు 60/16 పాయింట్ల తేడాతో, తెలంగాణపై వెస్ట్ బెంగాల్ జట్టు 47/46 పాయింట్ల తేడాతో, పాండిచ్చేరిపై పంజాబ్ జట్టు 52/19 పాయింట్ల తేడాతో, ఉత్తరాంచల్ పై తమిళనాడు జట్టు 59/55 పాయింట్లతో, కర్ణాటకపై రాజస్థాన్ జట్టు 55/12 పాయింట్లతో విజయం సాధించాయి. అదే విధంగా పురుషుల విభాగంలో ఒడిస్సాపై కేరళ జట్టు 51/41 పాయింట్లతో, విదర్భపై ఢిల్లీ జట్టు 45/10 పాయింట్లతో, చత్తీస్ ఘడ్ పై మహారాష్ట్ర జట్టు 54/18 పాయింట్ల తేడాతో, జార?ండ్ పై హర్యానా జట్టు 55/14 పాయింట్లతో, తెలంగాణపై ఆంధ్రప్రదేశ్ జట్టు 49/22 పాయింట్లు తేడాతో విజయం సాధించింది. కర్ణాటకపై ఉత్తరాఖండ్ జట్టు 47/26 పాయింట్లతో, పాండిచ్చేరిపై ఉత్తర ప్రదేశ్ జట్టు 58/32 పాయింట్లతో, మధ్యప్రదేశ్ పై తమిళనాడు జట్టు 48/33 పాయింట్లు తేడాతో గెలుపొందాయి.

కబడ్డీలో హోరాహోరీగా తలపడుతున్న జట్లు

ప్రత్యేక ఆకర్షణగా ఫుడ్‌కోర్ట్

- వివిధ ప్రాంతాల ప్రసిద్ధి చెందిన వంటకాల రుచులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మసుల బీచ్ ఫెస్టివల్‌లో వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన వివిధ రకాలైన ఫుడ్ స్టాల్, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బందరు కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బందరు లడ్డు, బందర్ హల్వా రుచులు ఆస్వాదించేందుకు ప్రత్యేక స్థాలు కేటాయించగా బీచ్ ఫెస్టివల్ కు విచ్చేసిన అశేష జనవాహిని బందరు లడ్డు రుచులు ఆస్వాదిస్తున్నారు.అనకాపల్లి జిల్లాకు చెందిన మాడుగుల హల్వా, గోదావరి జిల్లాలకు చెందిన ప్రత్యేక వంటకాలు స్టాల్స్ ఏర్పాటు చేశారు.

- జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇమిటేషన్ జ్యువెలరీ మైక్రో ప్లేటింగ్ నగలు, ఆభరణాలు, బేవరేజెస్, ఫ్రూట్ పల్ప్, కోసియార్ కాజు వంటి స్టాల్స్ ఏర్పాటుతోపాటు (అసోసియేషన్ ఆఫ్ లేడీ అంటర్పెన్యూర్స్ ఆఫ్ ఎ పి) ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.
- గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, లేసుల అమ్మకాలు ఏర్పాటు.
- జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రసి ద్ధిచెందిన చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు, ఏర్పాటు చేశారు.
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లో ఉచిత న్యాయ సహాయం గురించిన సమాచారంతో పాటు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.
- డిఆర్‌డిఎ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించారు.
- అమ్యూజ్మెంట్ సంబంధించి చిన్నారులకు జైంట్ వీల్, కొలంబస్,తదితర వినోదం అందించే ఏర్పాట్లతో బీచ్ ఫెస్టివల్ ఆకర్షణీయంగా ఆహ్లాదంగా తీర్చిదిద్దారు.

హెలీ రైడ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ /ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్‌లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్-2025 లో భాగంగా హెలీ రైడ్స్ ను మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలసి శుక్రవారం ప్రారంభించారు.

సామాన్యులకు అందుబాటులో లేని హెలీరైడ్స్, పార రాయిడ్స్ ధరలు : మంగినపూడి బీచ్ లో నాలుగు రోజులపాటు ప్రభుత్వం ఏర్పాటు మసులా బీచ్ ఫెస్టివల్-2025 లో పర్యాటకులు ఆహ్లాదం కొరకు ఏర్పాటు చేసిన హెలీ రైడ్స్, పెరరాయిడ్స్ ధరలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడంతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పెద మధ్యతరగతి ప్రజలు పెదవి విరుస్తున్నారు.హెలీ రైడ్స్ చేయలని ఎంతో ఉత్సుకతతో వచ్చే సామాన్య ప్రజలకు ధరలు చూసి అవాక్కు అవుతున్నారు. హెలి రైడ్ ఒక్క ట్రిప్పుకి రు నాలుగు వేలు, పార రాయిడ్స్ ఒక్క ట్రిప్పు కి రెండు వేలు ధర నిర్ణయించి వసూలు చేయడం పై పెద మధ్యతరగతి వర్గాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నాలుగు రోజులు కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడుపుదామని ఆలోచన చేసిన ప్రజలకు నిర్వాహకులు వసూలు చేస్తున్న ధరలకు చుక్కలు కనబడుతూన్నాయని పేర్కొంటున్నారు. నిర్వాహకులు ఆలోచించి ధరలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

యాంకర్ ఉదయభాను,హీరోయిన్ నిధి అగర్వాల్

జబర్దస్త్ నటులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా రెండో రోజు శుక్రవారం సాయంత్రం 6గంటలకు సాంప్రదాయ నృత్య ప్రదర్శనతో కార్యక్రమాలు ప్రారంభ మైయ్యాయి. తొలుత కూచిపూడి, జానపద నత్యాలు,డప్పు వాయిద్యాలు ఆహూతులను అలరించాయి.అనంతరం యాంకర్ ఉదయ భాను తనదైన స్టైల్లో వేదికపై పర్యాటకులను మంత్రముగ్దుల్ని చేసింది. సింగర్ గీతా మాధురి వర్ధమాన గాయకుడు హర్ష తో కలిసి లైవ్ మ్యూజిక్ షో లో అఖండ,డి జె టిల్లు, గుంటూరు కారం వంటి సినిమా పాటలతో హోరెత్తించారు.జబర్దస్త్ టీమ్ బుల్లెట్ భాస్కర్, నూకరాజు, స్కిట్ లతో అలరించారు.హర హర వీరమల్లు సినిమా డైరెక్టర్ జ్యోతికష్ణ, హీరోయిన్ నిధి అగర్వాల్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సినిమా లోని పాటలకు హీరోయిన్ నిధి అగర్వాల్ మరియు టీమ్ నత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పరిసరాల పరిశుభ్రత పాటించాలి అంటూ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, ఆ విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి జి.ఎల్.ఎన్.రాఘవన్ అడ్డుకున్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీకి చెందిన కె.రాము తన ఇంటిలోనే వ్యర్థాలు, చెత్తను రిక్షాలో తుమ్మలపాలెం తీసుకొచ్చి జాతీయ రహదారి పక్కన పడేస్తున్నాడు. అదే సమయంలో ఆ వ్యక్తిని రోడ్డు మార్గాన విజయవాడ వెళుతున్న డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ గమనించి కారు ఆపారు. చెత్త పడేస్తున్న రాముతో మాట్లాడి తిరిగి ఆ చెత్తను తీయించి రిక్షాలో వేసి వెనక్కి పంపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయొద్దని, చెత్త కుండీలను వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డిఎల్‌పిఒ సూచించారు. ప్రభుత్వం కార్యక్రమాలను రూపొందించడమే కాదు, వాటిని అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకం అనే విషయం ఈ సంఘటన రుజువు చేస్తుంది.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, వత్సవాయి : పెంటేలవారిగూడేనికి చెందిన మండి వెంకటరత్నం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉండగా సిఎం సహాయ నిధి చెక్కును ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బాధితుడికి అందజేశారు. టిడిపి నాయకుడు పెంటేల శ్రీనివాసరావు ద్వారా విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య లెటర్ ద్వారా సిఫార్సు ద్వారా మంజూరైన చెక్కును బాధితులకు ఎంఎల్‌ఎ సోదరులు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు)చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గడ్డం హుస్సేన్ (ఏసుబాబు) తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కంచికచర్లలో జరిగింది. పోలీసులు కథనం మేరకు కంచికచర్ల గ్రామానికి చెందిన దేవిరెడ్డి నాగరాజు (38) లారీలకు సంబంధించిన విడిభాగాల సామానుల దుకాణం నిర్వహించటంతో పాటు, లారీలు కూడా నిర్వహిస్తుండేవాడు. నాగరాజు గురువారం సాయంత్రం నుండి కనిపించకపోవడంతో బంధువులు గాలింపు చర్యలు చేపట్టి, కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ ప్రాంతంలో శుక్రవారం మృతదేహం నీటిలో తేలియాడుతుండటంతో సమాచారం అందుకున్న బంధువులు మృతదేహం నాగరాజుదిగా గుర్తించారు. మృతుడికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం నాగరాజు మృతదేహాన్ని నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన భౌతిక కాయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కాలవ వెంకటేశ్వర రావు, వేమా సురేష్ బాబు తదితర నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కంచికచర్ల ఎస్సై బి.రాజు తెలిపారు.

ఇబ్రహీంపట్నం : మండలం కాచవరం గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామంలోని అమ్మానాన్న ఆశ్రమం సమీపంలో ముఖంపై గాటుతో వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. 2016లో ఇబ్రహీంపట్నంలో జరిగిన పుష్కరాల సందర్భంగా నివాసాలు కోల్పోయిన వారికి కాచవరంలో స్థలాలు కేటాయించారు. అక్కడ నివాసం ఉంటున్న నడకుదిటి ఏసుబాబు (25) రోడ్డు పక్కన చనిపోయి ఉండటాన్ని గమనించి, పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హత్య లేక ప్రమాదం జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మురుగు... రహదారిపై పరుగు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగు రహదారిపైనే పరుగులు తీస్తోంది. 20 వార్డులు ఉన్న మైలవరంలో సుమారు 25 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఏ చిన్నపాటి వర్షం పడినా వర్షపు నీరు పోవడానికి డ్రైనేజీలు లేకపోవడంతో రోజుల తరబడి నిల్వ ఉండటంతో మురుగుగా ఏర్పడుతుంది. వర్షపు నీటితో పాటు నివాసాల్లోనే వాడక నీరు కూడా రహదారులపైనే చేరి నిల్వ ఉండటంతో దుర్వాసనతో పాటుదోమలు ప్రబలి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీలు పూడిక కూడా తీయడం లేదని చెత్తాచెదారం పేరుకుపోయి నిల్వ ఉండటంతో టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వచ్చేది వర్షాకాలం కావడంతో చినుకు పడితే రహదారులు చిత్తడిగా మారుతున్నాయని గృహిణులు పేర్కొంటున్నారు. వేసవిలోనే మురుగు రహదారిపై పరుగులు తీస్తుంటే వర్షాకాలం పరిస్థితి ఏ విధంగా ఉంటుం దోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమలు వృద్ధి చెంద టంతో రాత్రిపూట కంటిమీద కునుకుంటడం లేదని చెబు తున్నారు. అధికారులు ప్రజాప్రతితులు స్పందించి మురుగు నీరు, పారుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మైలవరం పాత మసీదు రోడ్లో రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

తిరుమలగిరి గ్రామానికి 12 శాతం హెచ్‌ఆర్‌ఎ మంజూరు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : యుటిఎఫ్ సంఘం ప్రాతినిధ్యం మేరకు జగ్గయ్యపేట పట్టణం నుండి 8 కిలో మీటర్ల పరిధిలో ఉన్న తిరుమలగిరి గ్రామానికి 12 శాతం హెచ్‌ఆర్‌ఎ మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. తిరుమలగిరి గ్రామానికి 12శాతం హెచ్‌ఆర్‌ఎ మంజూరు కాని విషయాన్ని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య యుటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పి మనోహర్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సలహాలు, సూచనలు తీసుకొని జగ్గయ్యపేట ఆర్అండ్‌బి అధికారుల నుండి డిస్టెన్స్ సర్టిఫికెట్, జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయం నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, గతంలో 13 గ్రామాలకు హెచ్‌ఆర్‌ఎ పెంపుదల చేస్తూ అప్పటి కలెక్టర్ ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్, యుటిఎఫ్ జిల్లా, మండల శాఖ, ఎంఎల్‌ఎ తాతయ్య, ఇచ్చిన లెటర్, తదితర డాక్యుమెంట్లను కలెక్టర్ కార్యాలయంలో అందజేయడంతో ఈ హెచ్‌ఆర్‌ఎ మంజూరయింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. యుటిఎఫ్ సంఘం, ఎం.కృష్ణయ్య కృషిని ఎంఎల్‌ఎ అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లిక నరసింహారావు, పల్లవి, సుధానంద్, జివిటి రాజశేఖర్, పర్స శ్రీనివాసరావు, వెంకటరత్నం, విసిహెచ్.వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రం అందుకుంటున్న యుటిఎఫ్ నాయకులు

వాటర్ కూలర్ విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసియున్న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానానికి పెనుగంచిప్రోలు గ్రామవాసులు విష్ణు హార్డ్వేర్ అండ్ మర్చంట్ షాపు ఓనర్ మోహన్‌లాల్ వాటర్ కూలర్ విరాళంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి, డిప్యూటీ కమిషనర్ బిహెచ్‌వి ఎస్ఎన్.కిషోర్ కుమార్‌కు అందజేశారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

మొక్కలు నాటిన తహశీల్దార్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెంలో తహశీల్దార్ సుశీలదేవి మొక్కలు నాటారు. అనంతరం రెడ్డిగూడెం హైస్కూల్ నుంచి ప్రదర్శన నిర్వహించి, షాపుల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం వద్దు అని అవగాహన కల్పించారు. రంగాపురం గ్రామ పంచాయతీలో కస్తూరిబాయి గాంధీ విద్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ప్రభాకర్‌రావు, ఆర్ఐఒ పుల్లారావు, సర్పంచ్ మల్లాది రాణి, అశోక్ రెడ్డి, సామాజిక కార్యకర్త చాట్ల విజయకుమార్, టిడిపి గ్రామ అధ్యక్షులు చాట్ల చందా, కుమారి, అంగన్వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన్ తరగతుల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం విజ్ఞాన తరగతుల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పట్టణంలోని 10వ వార్డ్ కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదేశాల మేరకు హాజరయ్యారు. కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు టి.ప్రసాద్ బాబు, వినోద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మంచిస్థాయిలో రావాలనే మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకొని సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండాలని కోరారు. వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, సిబ్బంది జె శ్యామల, రమేష్, రాము, సత్యవతి పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు, వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు శు క్రవారం ముగిశాయి. గ్రంథాలయ అధికారి కె.భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు అనేవి కేవలం పుస్తకాల నిల్వలు కాదు, అవి భావి పౌరులను రూపుదిద్దే జ్ఞాన మందిరాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జానాలపాటి వేణుగోపాల్ రెడ్డి, టిడిపి యువ నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, రెడ్డిగూడెం గ్రామ టిడిపి అధ్యక్షులు చాట్ల చందా, పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శిబిర వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లల ప్రదర్శనలు, పోటీలు, బహుమతులతో శిబిరం హర్షాతిరేకంగా ముగిసింది. **విజయవాడ అర్బన్ :** కానూరులోని స్కాట్ స్పైన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఐదు రోజులుగా జరుగుతున్న చెస్ పోటీలు, శిక్షణా తరగతులు శుక్రవారం సాయంత్రంతో ఘనంగా ముగిశాయి. చెస్ గ్రాండ్ మాస్టర్ తేజస్ బకరే ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ సులభంగా నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆర్గనింగ్ సెక్రటరీ యన్.ఎం.ఫణి కుమార్, స్కూల్ సిఇఒ కొడాలి జాహ్నవి, ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ, ఆంధ్రా చెస్ అసోసియేషన్ సెక్రటరీ కె.జగదీష్, ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ పి.రేణుక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్, మెమంటోస్ అందజేశారు. **కంచికచర్ల :** కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో గత 40 రోజులుగా జరుగుతున్న వేసవి విజ్ఞాన కేంద్రం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అల్లూరి రామచంద్రుడు అధ్యక్షతన ముగింపు సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కంచికచర్ల ఎండిఒ విజయలక్ష్మి హాజరయ్యారు. వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. వాలంటీర్స్‌గా పనిచేసిన ఉపాధ్యాయులు. ఎం.కనకారావు ఎస్‌కె ఇస్మాయిల్, బిట్రా రాహుల్ కుమార్, తదితరులు ఎండిఒను ఘనంగా సన్మానించి, మెమోటో అందజేశారు. 40 రోజులు సమ్మర్ క్యాంపులు వినియోగించుకున్న విద్యార్థులను ఎండిఒ అభినందించారు. **నందిగామ :** నందిగామ గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ 40 రోజుల సమ్మర్ క్యాంపు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులతో పాటు మెరిట్ సర్టిఫికెట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ తరపున అందజేశారు. **ఇబ్రహీంపట్నం :** వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా కొండపల్లి పట్టణ గ్రంథాలయంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ మామిడి శీతారామారావు డిఎన్‌బి సర్జన్ పాల్గొన్నారు. శీతారామారావు మాట్లాడుతూ విజ్ఞానాభివృద్ధిలో ముఖ్యపాత్ర వహించేది గ్రంథాలయాలన్నారు. వేసవి సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానం పెంపొందించడానికి ఈ శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయన్నారు.

తిరువూరులో సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

అనంతరం తెలుగు భాషా అధ్యాపకులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలన్నారు.గ్రంథాలయ అధికారి డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. **మైలవరం :** స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవిశిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎల్‌బిఆర్ సిఇ గ్రంథపాలకులు టి.సాంబశివరావు, విశ్రాంత ఉపాధ్యాయులు టి.సురేష్ బాబు, బి.దాసులు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు ప్రథమశ్రేణి గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. సుమారు రెండు నెలల పాటు నిర్వహించిన ఈ శిక్షణా తరగతుల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, చెస్, కరాటే, బొమ్మల తయారీ వంటి కళా నైపుణ్యాలను నేర్పించామని, మంచి పుస్తకాలు చదివించి, కథలు చెప్పించడం, క్విజ్ పోటీలు వంటి విద్యార్థులు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించామని గ్రంథాలయ అధికారి పద్మ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ నిర్మల, కమీషనర్ లోవరాజు, భారతీయ శతక పద్య రచయిత ఈడే భరతకుమారి, కరాటే ఉపాధ్యాయులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరాలు

బందరులో మాట్లాడుతున్న అధికారులు

పమిడిముక్కల మండలంలో బహుమతులు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మచిలీపట్నం నగరపాలక కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, మచిలీపట్నం సబ్ జైల్ సూపరెంటెంట్ పి రమేష్, డివైఈవో శేఖర్ సింగ్ పాల్గొన్నారు. మచిలీపట్నం సబ్ జైలు సూపర్నెంట్ పి. రమేష్ మాట్లాడుతూ దేశానికి సంపద విద్యార్థులేనని, అటువంటి విద్యార్థులు చిన్ననాటి నుంచే గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటే, బలమైన విద్యార్థి సంపద దేశానికి అందుతుందని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. టిడిపి 45వ డివిజన్ ఇంచార్జ్ పీవీ ఫణి కుమార్, సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఉస్మాన్ భాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు శాఖా గ్రంథాలయంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు ఎం మల్లేశ్వరరావు, జాన్సన్, లక్ష్మీ, లాయర్ కష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరంలో నిర్వహించిన వేసవి శిబిరం ముగింపు శిబిరంలో పుణ్య చారిటీస్ కార్యదర్శి జాస్తి విజయ భూషణ్ కుమార్ పాల్గొని స్వయంగా విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. లైబ్రరీ కమిటీ చైర్మన్ నర్రా సీతారామరావు , గన్నే వెంకటరావు, చిమట.రామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేట్ 2 శాఖ గ్రంథాలయంలో 45 రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ వై పి సి ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్, బహుమతులను అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, వి విమలాదేవి, గ్రంథాలయ అధికారిని టి వాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి మొవ్వ:** మొవ్వ శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉమశ్రీ , జడ్పిటిసి కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, సభాధ్యక్షులుగా మండవ బుజ్జి కోటేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొవ్వ శాఖ గ్రంథాలయ అధికారిణి కే కష్ణకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు వేసవి శిక్షణా కార్యక్రమంలో ఎంఇఓ జె సాంబశివరావు పాల్గొని గెలుపొందిన 30 మంది విజేతలకు బహుమతులు అందించారు. గ్రంథాలయ అధికారి యు చంద్రశేఖరరావు, గ్రామస్తులు, పాఠకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థుల కు నిర్వహించిన వేసవి శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, మాజీ ఎ మ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎ. కష్ణమోహన్, గ్రంథాలయ సంస్థ సంయుక్త కార్యదర్శి వి.రవికుమార్, ఉయ్యూరు సీఐ టీవీవీ రామారావు, హెూప్ హాస్పిటల్ అధినేత జాన్ డేవిడ్, వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మడలంలోని అగ్నిపర్రు, మేడూరు, గురజాడ, కపిలేశ్వరపురం, పెనుముచ్చ, పమిడిముక్కల గ్రంథాలయలలో వేసవి శిక్షణా శిబిరాలు ముగిశాయి. ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ కార్యదర్శి సుబ్బారావు, షరీఫ్, వెనిగళ్ళ ప్రతాప్, కపిలేశ్వరపురం పశు వైద్యాదికారి వెంకటేశ్, సర్పంచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు

కొత్త సమస్యలు సృష్టిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక : వైసిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కొత్త సమస్యలు సృష్టిస్తోందని వైసీపీ యువనేత బడే గౌతమ్ విమర్శించారు. శుక్రవారం అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతి సోమవారం స్పందన పేరుతో జిల్లాల్లోని కలెక్టర్లు జిల్లా స్థాయి అధికారులు ప్రజల వద్ద నుండి వారి సమస్యలకు సంబంధించి అర్జెంట్ స్వీకరించి అర్జీలలోని సమస్యల తీవ్రతను బట్టి ఆయా శాఖలో ఉన్నత అధికారుల పర్యవేక్షణలో వీలైన వెంటనే సమస్యలకు పరిష్కారం చూపేవారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ప్రజాధరణ పొందిన అదే స్పందన కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మార్పు చేసి కొనసాగిస్తుండగా కార్యక్రమం పై ఉన్న అధికారుల పర్యవేక్షణ లోపించి అర్జీదారుల సమస్యలకు సరైన పరిష్కారం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలు కూర్చి స్థానికంగా న్యాయం జరగని సమస్యలపై జిల్లా కేంద్రానికి వెళ్లి అర్జీలు సమర్పిస్తుండగా తిరిగి వాటిని పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల మండల స్థాయి అధికారులకు పంపుతున్నప్పటికీ వారు అదేదో వారిపై ఇచ్చిన ఫిర్యాదుగా భావిస్తూ అర్జీదారులపైనే ఆక్రశాన్ని ప్రదర్శిస్తు న్నారన్నారు. వారి ఆఫీసులో అర్జీదారులతో ఫోటోలు దిగి వారిని పంపిస్తూ మీ సమస్య పరిష్కరించామని అర్జీలను క్లోజ్ చేస్తున్నట్లు ఆరోపించారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : విద్యుత్తుకు స్మార్టుమీటర్లు బిగించి వినియోగదారులను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారనిసిపియం గుడివాడ మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో స్మార్టు మీటర్లకు వ్యతిరేకంగా పోస్టరును ఆవిష్కరించి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు స్మార్టుమీటర్లను వ్యతిరేకించి వాటిని పగుల గొట్టమని ప్రజలకు పిలుపు నిచ్చిన తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత దూకుడుగా మీటర్లు బిగించే ప్రయత్నం చేయటం దుర్మార్గమన్నారు. సిపియం స్థానిక నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, లంకా సురేంద్ర, పి రజని, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పదో తరగతి టాపర్లకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పదవ తరగతి 2024-25 విద్యా సంవత్సరంలో పబ్లిక్ పరీక్షలలో 500కు పైగా మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం ఆవనిగడ్డ టిడిపి మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గోగినేని పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలను మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఆధ్వర్యంలో సత్కరించారు. ఆ పాఠశాలకు చెందిన కోనేరు వల్లి కుమారి 541, ఎలకొండ నాగ సాయి లక్ష్మి 531, ములగాలపల్లి హాసిని 524 మార్కులు సాధించడంతో గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ పదిహేను వేల ఆర్థిక సాయం అందజేశారు. చందన నరసింహారావు, లింగం బాబురావు,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

వైద్య విద్యను ప్రైవేటుపరం చేయెుద్దని నిరసన

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : వైద్య విద్యను ప్రైవేటుపరం చేయెుద్దనిమచిలీపట్నం పింగళి వెంకయ్య వైద్య కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి4 విధానాన్ని (పబ్లిక్ అండ్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్షిప్) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్107,108 లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. అనంతరం వైద్య కళాశాల ప్రిన్సిపల్ కు వినతి పత్రం అందించారు. ఏఐఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ జి పల్లవ రాజు, ఏఐఎస్ఎఫ్ కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాదిక్, ధీరజ్ పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నియోజకవర్గంలోని డ్రైన్లు, ఇరిగేషన్ కాలువల్లో అభివద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని, ఒక్క ఎకరాను కూడా ముంపు బారిన పడనివ్వబోమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండలంలోని విన్నకోట గ్రామం లోని పోల్ రాజ్ మేజర్ డ్రైన్ లో రూ.20 లక్షలతో పూడిక తీత పనులను రైతాంగంతో కలిసిఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము, స్వయంగా ప్రొక్లైన్ నడుపుతూ కాలువలో పూడిక తొలగించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ డీ.ఈ గణపతి, ఏ.ఈ కుమార్, కూటమి నాయకులు పామర్తి సత్తిబాబు పామర్తి గోపాలకష్ణ, కాగిత విజయ సారధి, పామర్తి అనిల్, పండే శ్రీను, చేకూరు జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

అడ్వకేట్ జనరల్‌తో కెయు ఉపకులపతి భేటీ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. కృష్ణా విశ్వవిద్యాలయంకు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నియామకం గురించి చర్చించారు. అలాగే విశ్వవిద్యాలయం లో అధ్యాపకుల నియామకం పై కోర్టు ల్లో ఉన్న పెండింగ్ కేసులు పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించారు.

'ఎస్‌విఎల్' విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇంటర్మీడియట్ బోర్డ్ 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీ డియట్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఎస్‌విఎల్ క్రాంతి జూనియర్ కళాశాల చెందిన ఇరువురు విద్యార్థులు కుప్పా పావని, బేగ్ హుమేరా కౌసబ్ సీఈసీ గ్రూపు జిల్లాలో ప్రథమ స్థానం సాధించడంతో ఇంటర్మీడియట్ బోర్డ్ ఈ ఇరువురి విద్యార్థులను ప్రతిభ అవార్డులకు ఎంపిక చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ డి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆ విద్యార్థులను శుక్రవారం కళాశాల వద్ద అభినందించారు. వీరికి ఈ నెల 9వ తేదీన మచిలీపట్నం లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ అవార్డులతో పాటు రూ 20 వేల నగదు బహుమతి అందజేస్తారని చెప్పారు ఈ సందర్భంగా వీరిని కరస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ ఎన్ వి నాగేశ్వరరావు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

9 నుండి ఐటిఐలో అడ్మిషన్లు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో గల కే.బీ.ఆర్ గవర్నమెంట్ ఐటిఐ కష్ణాజిల్లాలో గల ప్రైవేట్ ఐ.టి.ఐ కళాశాలలో చేరుటకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జనరల్ పూల్ నందు ఈనెల 9వ తేదీన ఉదయం 8 గంటల నుంచి ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు కష్ణాజిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ ఎల్. గౌరీ మణి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వసతి గృహాల్లో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ వసతి గహాల అభివద్ధి పనులు జరుగుతున్నాయని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం కోడూరులోని పలు వసతి గహాలను మండలి వెంకట్రామ్, స్థానిక జనసేన పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. కోడూరు మండలంలోని శ్రీరామపురంలోని బాలుర బీసీ వసతి గహంలో రూ.19.50 లక్షలతో జరుగుతున్న మరమ్మత్తు పనులు, సౌకర్యాల కల్పన పనులు పరిశీలించారు. శ్లాబు నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాకపోవటానికి పరిశీలించారు. అనంతరం కోడూరు శివారు స్వతంత్రపురంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గహం పరిశీలించారు. ఈ వసతి గహంలో రూ.13.50 లక్షలతో ప్రహరీ నిర్మాణం, హాస్టల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ సురేష్ , జనసేన పార్టీ నేతలు కోట రాంబాబు, కొండవీటి సునీత, తోట సోమశేఖరరావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు పాల్గొన్నారు.

గన్ని వీరాంజనేయులుకు అభినందన

ప్రజాశక్తి-గన్నవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు - ఆప్కాబ్ చైర్మన్‌గా ఉంగుటూరు మాజీ శాసన సభ్యులు, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పదవీ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. అనంతరం గన్నవరం ఏబీ కన్వెన్షన్ లో జరిగిన అభినందన సభలో టిడిపి శ్రేణులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆయన ఘనంగా సన్మానించారు. సహకార రంగంలో అభివద్ధికి టిడిపి కషి చేస్తుందని పలువురు పెద్దలు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలు కూడా హాజరయ్యారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంకు చెందిన పేద విద్యార్థినికి రెండవవిడత రూ.19, వేల ఆర్థిక సాయం అందించారు. స్థానిక భాస్కరపురంకి చెందిన నాంపల్లి విజయ్ కుమార్, వాహిని దంపతుల కుమార్తె మహాలక్ష్మి ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 950 అత్యుత్తమ మార్కులు సాధించింది. సిఎ చదవాలనే తన కలను నిజం చేసుకొనుటకుగాను ఆర్థిక సాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తూ మైత్రీ ఫౌండేషన్ సభ్యులు చదలవాడ దివాకర్‌ని సంప్రదించగా సాయం అందించారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె వేణుకుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బూడిద లారీ బోల్తా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్‌పై నుండి కిందికి వస్తున్న బూడిద రవాణా చేస్తున్న లారీ పల్టీలు కొట్టుకుంటూ కిందపడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. గురువారం మధ్యాహ్నం సమయంలో పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ వెనుక ఉన్న నివాసాల వద్దకు పైనుంచి పల్టీలు కొట్టుకుంటూ రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. బయట ఆడుకుంటున్న పిల్లలు సైతం నివ్వెరపోయి భయాందోళనలతో పరుగులు తీశారు. అక్రమ బూడిద రవాణాపై ఎంతోకాలంగా పశ్చిమ ఇబ్రహీంపట్నం వాసులు ఎన్నో ఆందోళనలు నిర్వహించినప్పటికీ ఇక్కడి అక్రమ బూడిద రవాణా ఆగక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. విటిపిఎస్ యాజమాన్యం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోతే ప్రజల ప్రాణాలే కదా అన్నట్లుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు కండిషన్ చెక్ చేయకుండా కొండలు ఎక్కించి ప్రజల ప్రాణాల తీస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంకాస్త దగ్గరగా పడినా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చి ఉండేది. ఏది ఏమైనా బూడిద లారీల వల్ల ఇబ్రహీంపట్నం పరిసరాలు మొత్తం బూడిద కాలుష్య కోరల్లో చిక్కుకొని రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ బూడిదపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

దొనబండ వద్ద లారీ బీభత్సం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపు వస్తున్న లారీ అదుపుతప్పి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పిన లారీ రోడ్డు పక్కన గుడి ఆర్చ్‌ను ఢీకొట్టడంతో స్వల్పంగా ద్వారం ధ్వంసమైంది. అనంతరం కరెంటు స్తంభాన్ని ఢీకొని లారీ ఆగింది. దీంతో కరెంటు స్తంభం విరిగి పక్కకు పడటంతో పెను ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ గంజాయి మత్తులో ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. సంఘటనా స్థలాన్ని చేరుకున్న పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

కాల్వలోకి దూసుకెళ్లిన బస్సు
ప్రయాణికులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి :
హైదరాబాదు - విజయవాడ జాతీయ రహదారిపై పెనుగంచిప్రోలు సమీపంలో ఓ ప్రయివేటు బస్సు అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న సైడ్ కాలువలోకి దూసుకుపోయింది. 40 మంది ప్రయాణికులతో హైదరాబాదు నుండి విజయవాడ వస్తున్న బస్సు ప్రమాదవశాత్తు కాల్వలోకి దూసుకువెళ్లింది. అయితే కాలువ లోతు తక్కువ ఉండడం, ఎటువంటి నీటి ప్రవాహం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా చికిత్స కోసం వారిని దగ్గరలో ఉన్న నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

'క్యాపిటల్'లో అరుదైన గుండె శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పోరంకిలోని క్యాపిటల్ హాస్పిటల్స్‌లో అరుదైన గుండె శస్త్రచికిత్స విజయవంతమైంది. సిటీ చీఫ్ సర్జన్ డాక్టర్ కడియాల హేమకృష్ణ సాయి నేతృత్వంలో డాక్టర్ల బృందం తొలిసారిగా భారతదేశంలో 'ఎఆర్టిక్ రూట్ ఎన్లార్జ్‌మెంట్ వయా బోయాంగ్ టెక్నిక్'తో పాటు మూడు వాల్వులపై శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో బృహద్ధమని వాల్వ్ రీప్లేస్‌మెంట్, మిట్రల్ వాల్వ్ రీప్లేస్మెంట్, ఎల్.ఏ. రిడక్షన్, ట్రైకస్పిడ్ వాల్వ్ రిపేర్ నిర్వహించారు. డాక్టర్ కడియాల హేమకృష్ణ సాయి ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్‌టౌన్ చిట్టినగర్‌కి చెందిన 31 ఏళ్ల చిక్కాల కోటేశ్వరి ఐదేళ్లుగా గుండె బృహద్ధమని సమస్యతో బాధపడుతున్నారని వివిధ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సకు అవకాశాలు నిరాకరించబడిన ఆమె, చివరకు క్యాపిటల్ హాస్పిటల్స్‌ను సంప్రదించారని అన్నారు. వైద్యుల పరిశీలన తర్వాత ట్రిపుల్ వాల్వ్ సర్జరీతో పాటు మూల విస్తరణ సూచించామన్నారు. శస్త్రచికిత్సకు అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ ఎం.శ్రీధర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.ఎస్.ఆర్.భూపాల్ మద్దతుగా ఉండగా, డాక్టర్ హేమకృష్ణ సాయి నేతృత్వంలో ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద మే 21న శస్త్రచికిత్స నిర్వహించామన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వి.సురేష్ మాట్లాడుతూ 'ఇది భారతదేశంలో జరిగిన అరుదైన కార్డియాక్ శస్త్రచికిత్సల్లో ఒకటి అని అన్నారు. ఈ విజయంతో మా ఆసుపత్రి దేశస్థాయి గుర్తింపు పొందింది" అని తెలిపారు. '2021లో ప్రవేశపెట్టిన బోయాంగ్ టెక్నిక్ ద్వారా ఇది నిర్వహించడం భారతదేశంలో ఇదే తొలిసారని చెప్పారు. దీని వల్ల వాల్వ్ పనితీరు మెరుగవుతుందన్నారు. భవిష్యత్తులో వాల్వ్-ఇన్-వాల్వ్ రిస్క్ తగ్గుతుందని తెలిపారు.

మాట్లాడుతున్న వైద్యులు (ఇన్‌సెర్ట్‌లో చికిత్స చేయించుకున్న మహిళ)

హెల్త్ సెక్రటరీపై దాడి హేయం

వెల్ఫేర్ అసిస్టెంట్‌పై చర్యకు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడసిటీ : విజయవాడలోని 139 సచివాలయంలో హెల్త్ సెక్రటరీ వి.త్రివేణిపై దాడి చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ షరీఫ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ యునైటెడ్ గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం వెల్ఫేర్ అసిస్టెంట్ షరీఫ్ హెల్త్ సెక్రటరీ త్రివేణిని అసభ్యకరమైన పదజాలంతో దూషించి గొడవకు దిగి త్రివేణి కుడి చేయి మెలిపెట్టారని, కొట్టబోయారని ఇతర ఉద్యోగులు అడ్డుకున్నారని అన్నారు. ఒక మహిళ, సాటి ఉద్యోగి పట్ల ఈ రకంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. మహిళా ఉద్యోగి పట్ల విచక్షణ రహితంగా వ్యవహరించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ మున్సిపల్ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్)వారిని అసోసియేషన్‌గా బాధితురాలితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాలని కఠిన చర్య తీసుకోవాలని కమిషనర్‌ని కోరారు. ఎంక్వయిరీ చేసి చర్య తీసుకుంటామని అడిషనల్ కమిషనర్ అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని హెల్త్ సెక్రటరీస్‌కి వైద్యారోగ్య శాఖ విధుల్ని మాత్రమే చేయించాలని కోరారు. కానీ మున్సిపల్ శాఖ వారు సర్వేలు పేరుతో, పన్నులు వసూలు పేరుతో పనిభారం మోపుతున్నారని ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ విధులే చేయించాలని కోరారు. కమిషనర్‌కి వినతిపత్రం అందజేసిన వారిలో వెంకటరమణ, స్పందన, రాణి, కుమారి, రంజాన్ బీ తదితరులు ఉన్నారు.

త్రివేణికి న్యాయం చేయాలని కోరుతున్న ఎన్‌సిహెచ్, హెల్త్ సెక్రటరీలు

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి - వత్సవాయి : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యానికి దోహదపడతాయని చిల్లకల్లు ప్రాజెక్టు ఐసిడిఎస్‌సిడిపిఒ లక్ష్మీ భార్గవి అన్నారు. పెనుగంచిప్రోలు అంగన్వాడీ కేంద్రం - 8, అనిగండ్లపాడు -7 అంగన్వాడీ కేంద్రంలో గ్రేడ్ -1 అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు శారీర వ్యాయామం క్రీడలు, ఆటల గురించి వివరించారు. వారితో వ్యాయామం, యోగా చేయించారు. వ్యాయామం, యోగా చేయటం వల్ల అనారోగ్యాన్ని తరిమికొట్టొచ్చని, వ్యాధి నిరోధక శక్తిని పొందొచ్చని అన్నారు. రక్త ప్రసరణ వేగంగా జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని సూపర్వైజర్ ఉషారాణి కిశోర బాలికలకు వివరించారు. గర్భిణులు,బాలింతలు కిశోర బాలికలు ఎంఎస్‌కెలు, అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ పాల్గొన్నారు.

గెలాక్సీ ఎస్25 అల్ట్రాపై అద్భుతమైన ఆఫర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్25 అల్ట్రాపై అద్భుతమైన పరిమితకాల ఆఫర్‌ను ప్రకటించిందని సంస్థ ఇన్చార్జి కె.ప్రతాప్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. మొదట్లో రూ.129999 ప్రారంభ ధరతో లభించిన గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా ఇప్పుడు కేవలం రూ.1,17,999 వద్ద అందుబాటులో ఉంటుందన్నారు. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై ప్రత్యేక ధర వద్ద రూ.12,000 తక్షణ క్యాష్‌బ్యాక్ కూడా కలిసి ఉంటుందన్నారు. వినియోగదారులకు ఈ ఆఫర్, మరింత ఆకర్షణీయంగా మలుస్తూ, గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా 24 నెలల నో-కాస్ట్ ఇఎంఐతో కూడా అందుబాటులో ఉందన్నారు. మెరుగైన లభ్యత కోరుకునే వినియోగదారులు నెలకు రూ.3278 నుండి ప్రారంభమయ్యే నోకాస్ట్ ఇఎంఐని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

ఆరోగ్య రంగ సేవల సమాచారం కోసం
కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
ఆరోగ్య రంగ సేవలను అందించడం, రోగి సంరక్షణ గురించి తెలియచేయడానికి కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ పని చేస్తున్నదని సంస్థ ఇన్చార్జి సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యత్వ బకాయిల్లో 20 శాతం పెంపు ఆమోదం తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించి పారదర్శకత, జవాబుదారీతనం, నిధుల కేటాయింపుతో సంస్థ పని చేస్తుందన్నారు. సంస్థ ఆర్థిక ప్రోత్సాహానికి నిజంగా అర్హత కలిగి ఉందా అని ప్రశ్నించడంలో కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ పని చేస్తుందన్నారు. 'ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్రమైన పారదర్శకత సంస్కరణలకు కట్టుబడి, సీనియర్ పరిహార ప్యాకేజీలను తగ్గించి, రోగి సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే ప్రోగ్రామ్‌ను రూపొందిస్తుందన్నారు. ఆరోగ్య రంగ సేవలను అందించడంతో బాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు.

ఇంజినీరింగ్, ఇతర కోర్సుల్లో కెఎల్ సత్తా

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కెఎల్ విద్యార్థుల హవా కొనసాగుతోంది. ఇప్పటికే ఇంజనీరింగ్ విభాగంలో 100 శాతం ప్లేస్‌మెంట్స్ రికార్డు సాధించగా డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల విద్యార్థులు సైతం 155కు పైగా కంపెనీల్లో ప్లేసెమెంట్స్ సాధించారని యూనివర్సిటీ ప్లేస్‌మెంట్స్ విభాగం సీనియర్ డైరెక్టర్ డాక్టర్ శరవణబాబు తెలిపారు. విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ విషయంలో యూనివర్సిటీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అందులో భాగంగానే 450కి పైగా జాతీయ కంపెనీలు, 50కి పైగా అంతర్జాతీయ కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కోసం యూనివర్సిటీకి వచ్చాయని వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పూర్తయినప్పటికీ మెరుగైన ఆఫర్లు వస్తూ ఉండటంతో విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్‌లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ ఇంజనీరింగేతర కోర్సుల విషయానికి వస్తే బ్యాంకు ఆఫ్ అమెరికా, డెలాయిట్, ఐటిసి, ఆక్సెంచర్, టిసిఎస్ వంటి 155కు పైగా కంపెనీలలో 15 వందల మందికి పైగా ఆఫర్స్ వచ్చాయని, 1087 మంది విద్యార్థులు ప్లేసెమెంట్స్ పొందారని పేర్కొన్నారు. డిగ్రీ కోర్సులలో 10.7 లక్షల సిటిసి ఆఫర్స్‌ను తమ విద్యార్థులు దక్కించుకున్నారని చెప్పారు. బిజినెస్ డెవలప్మెంట్ ఎట్ గౌర్ మెట్ పాప్ కార్నియా సిఇఒ బొల్లినేని సురేష్ బాబు, మాన్యుఫాక్చరింగ్ రీ కాంబినెంట్ అండ్ వైరల్ వ్యాక్సిన్స్ బయోలాజికల్ ఇ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.వేణుగోపాలరావు, ఉన్నత విద్య స్కిల్లింగ్ శాప్ ఇండియా సర్వీసెస్ హెడ్ శామ్యూల్ ఫిలిప్ బాబు, డేటా అండ్ ఎనలైటిక్స్, ఎల్‌టిఐ మైండ్ ట్రీ సీనియర్ డైరెక్టర్ విఎస్ఆర్ ప్రసాద్ ఓరుగంటి, ఐటిసి సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ రామ్ చందర్ సౌందర రాజన్‌లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, ఎంహెచ్‌ఎస్ విభాగం డీన్ డాక్టర్ కిషోర్ బాబు మాట్లాడుతూ కెఎల్‌యూనివర్సిటీలో ఏ కోర్సు చదివినా మంచి ప్యాకేజీతో ప్లేసెమెంట్ వచ్చేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని ఇందులో భాగంగా ఇటీవలే ఇండస్ట్రీ ఆన్ క్యాంపస్ ప్రోగ్రామ్ ప్రారంభించినట్లు చెప్పారు. క్యాంపస్‌లోనే 15కు పైగా కంపెనీలు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే 3 కంపెనీలు ఏర్పాటు అయ్యాయని చెప్పారు. నైపుణ్యాల అభివృద్ధిలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వటం, నాణ్యమైన డిగ్రీలతో జాతీయ, అంతర్జాతీయ కంపెనీల్లో విద్యార్థులు ప్లేస్ అయ్యేలా వారిని సిద్ధం చేయటం యూనివర్సిటీ ప్రధాన ఆశయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, అడ్మిన్ల డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, ప్లేసెమెంట్స్ విభాగం సీనియర్ డైరెక్టర్ డాక్టర్ శరవణబాబు, అసోసియేట్ డీన్ డాక్టర్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.